## వేమిరెడ్డి దంపతుల్ని ఆహ్వానించిన పుట్టా



**బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త** కార్తీకమాసం పురస్కరించుకొని శ్రీమల్లికార్జునస్వామి వారికి ప్రతి సోమవారం మరియు పర్వదినాలలో జరుగు విశేష కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా గురువారం రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులను, జిల్లా ఎస్‌పి డాక్టర్ సిహెచ్ తిరుమలేశ్వర్‌రెడ్డిని దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, దేవస్దానం కమీషనర్ విరుపావర్ఝుల గిరికృష్ణ, ఆలయ అర్చకులు,వేదపండితులు కలిసి వారికి శేషవస్త్రములు,ప్రసాదాలు అందజేసి కార్తీకమాస విశేష కార్యక్రమానికి ఆహ్వానించారు.

## కోవూరులో ట్రాన్స్‌కో విజిలెన్స్ దాడులు- 20 కేసులు నమోదు



**కోవూరు, నవంబరు 16 ప్రభాతవార్త :** కోవూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం ట్రాన్స్‌కో విజిలెన్స్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో వారు 20 గృహాలకు పైగా లోడ్ ఎంత ఉంది అనే విషయాలపై నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 19 గృహాలకు సంబంధించి అడిషనల్ లోడ్ కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ఒక ఇంటిలో అక్రమంగా విద్యుత్ వాడుతున్నట్లు ఆ ఇంటిపై కూడా కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ట్రాన్స్‌కో విజిలెన్స్ డీఈఈ కె. కృష్ణమూర్తి, ఏఈ కె. సుధీర్, తదితరులు ఉన్నారు.

## జిల్లా సమైక్య 17వ వార్షిక మహాసభ సమావేశం



**నెల్లూరు అర్బన్,నవంబర్16,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా సమైక్య ప్రారంభించి 16సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పురస్కరించుకుని జిల్లా సమైక్య 17వ వార్షిక మహాసభ సమావేశం నవంబర్ 16వ తేదీన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెర్ప్ విజయవాడ నుండి విచ్చేసిన ప్రత్యేక అధికారి రాజాప్రతాప్ డైరెక్టర్ ఉన్నతి విభాగంతోపాటు పథక సంచారకులు డిఆర్డిఏ నెల్లూరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా సమైక్య అధ్యక్షులు ఎస్.సారమ్మ,జిల్లా సమైక్య ఏర్పడినప్పుడు నుండి సంఘాల సమస్యలు ఏ విధంగా అభివృద్ధి చెందాయో సభ్యులు సుస్థిర జీవనోపాదులు ఏర్పాటు చేయడం కోసం రుణాలు తీసుకోవడం సకాలంలో తిరిగి చెల్లించడం,ఇతర శాఖలను సమన్వయ పరుచుకుని ఎంతో అభివృద్ధి చెందాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నుండి ప్రత్యేక అధికారి రాజా ప్రతాప్,డిఆర్డిఏ పిడి సాంబశివరావు,పథకం సంచాలకులతో పాటు జిల్లా సమైక్య అధ్యక్షురాలు ఎస్ సారమ్మ,ఓబి నెంబర్లు,ఏపిడి,డిపియం,ఏపీఎంఐబీ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఆర్‌టి క్లినిక్‌లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**నెల్లూరు నవంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గర్భకోశ వైద్య నిపుణులు ఐయుఐని తమ ఆసుపత్రుల్లో ఆచరిస్తున్నవారు, ఆ ఆసుపత్రుల యాజమాన్యం ఏఆర్‌టి చట్టం 2021 కింద ఏఆర్‌టి క్లినిక్ లెవల్-1గా తప్పనిసరిగా రిజిస్టరు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ఆసుపత్రుల వైద్యులు, యజమానులు సంబంధిత రిజిస్ట్రేషన్ కొరకు హెచ్‌టిటిపిఎస్;//రిజిస్ట్రేషన్.ఏఆర్‌ట్ సరోగసీ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ నందు వివరాలను నమోదు చేసుకొవాలన్నారు. ఆ ధరఖాస్తుతోపాటు నిర్ణీత రిజిస్ట్రేషన్ రుసుము రూ.50వేలను డిడి రూపంలో డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందించాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుండా ఐయుఐని పాటిస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ హెచ్చరించారు.

## కృష్ణపట్నంలో వైద్యశిబిరం




**ముత్తుకూరు, నవంబర్16,ప్రభాతవార్త** కృష్ణపట్నం గ్రామం సచివాలయంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్,ఆదానీ ఫౌండేషన్,అపోలో ఫౌండేషన్,కృష్ణపట్న గ్రామ పంచాయతీ,సంయుక్తంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ముఖ్యంగా డెర్మటాలజిస్ట్(స్కిన్ డాక్టర్),గైనకాలజీ,డెంటల్,జనరల్ ఫిజీషియన్,హోమియోపతి హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఆరోగ్య శిభిరానికి 189మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందించడంతోపాటు ల్యాబ్ పరీక్షలు,దంత చికిత్స,స్త్రీల ఆరోగ్యం,చర్మ చికిత్స అందించారు. ఆదాని ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్,డాక్టర్ ఆర్.గాయత్రి,డాక్టర్ సిహెచ్.సుహర్షనర్,కళ్యాణ్,సురేష్,కార్తీక్,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస లక్ష దీపోత్సవానికి భూమిపూజ చేసిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**నెల్లూరు సిటీ,నవంబర్16,ప్రభాతవార్త** టీటీడీ ఢిల్లీ స్ధానిక సలహా మండలి బోర్డు చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నెల్లూరులోని వీఆర్‌సి మైధానంలో నిర్వహించనున్న కార్తీకమాస లక్ష దీపోత్సవం కార్యక్రమానికి భూమిపూజ చేశారు. డిశంబర్ 1,2,3, తేదీల్లో కార్తీకమాస లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే, అందులో భాగంగా గురువారం ఉదయం పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భూమి పూజ చేసి ఏర్పాట్లను లాంఛనంగా ప్రారంభించారు. గత 8ఏళ్లుగా వీపిఆర్ ఫౌండేషన్‌ఆధ్వర్యంలో కార్తీకమాస లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక మాస లక్ష దిపోత్సవం కార్యవర్గ సభ్యులు,పండితులు,తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## 16 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి ప్రాంతంలో నిరంతరం యథేచ్ఛగా రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు సాగుతున్నాయి. అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా అధికారులు అడ్డుకట్టవేయలేక ఘోరంగా వైఫల్యం చెందారు. సమాచారం అందుకుని నెల్లూరు నుంచి అధికారులు తరలివచ్చి రేషన్ బియ్యాన్ని పట్టుకుంటున్నారు. కావలి పట్టణం గాయత్రినగర్‌లోని పంకు వెంకటేశ్వర్లు నివాసంలో 16 బస్తాలు రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఈ విషయం స్ధానిక అధికారులకు కూడా తెలియకపోవడం కొసమెరుపు.

# గిరిజనుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**వెంకటాచలం నవంబర్ 16 ప్రభాతవార్త** గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండలంలో 122 గిరిజన లబ్దిదారులకు 15 వేల రూపాయాలు చొప్పున గృహనిర్మాణానికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజనులకు ఇండ్లు మంజూరు అయిన ప్రతి గిరిజన కుటుంబానికి 15 వేల రూపాయాలు అందించినట్లు మంత్రి పేర్కొన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాలను పేదలకు ఇళ్ల స్దలాలకు పంపీణి చేస్తుంటే మంచి పేరు వస్తుందన్న ఆలోచనతో టిడిపినాయకులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రతి లేవుట్‌ను కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం అధికారులను బెదిరించి మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే జైలుకు పంపతామని హెచ్చరికలు జారి చేయడం దుర్మార్గమని అన్నారు. పేద వారి ఇంటి స్దలాల పంపీణిలో కూడా టిడిపినాయకులు వ్యవహారించిన తీరు బాధాకరమని అన్నారు. ఎవ్వరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా సర్వేపల్లి నియోజకర్గంలో ఆర్హులైన ప్రతి లబ్దిదారులకు ఇల్లు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే గ్రామాలలో పూర్తి స్దాయిలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. ప్రతి ఒక్క గిరిజన లబ్దిదారుడు ఇల్లు నేర్మించుకోవాలని ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. నేటి నుండి జిల్లాలో భూ పంపీణి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈనెల 25 వరకు భూపంపీణి కార్యక్రమం జరుగుతుందని సాగు చేసుకుంటున్న వారికే పట్టాలు పంపీణి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు నరేష్, ఎంపిపి మందాకవితా,జిల్లా వైఎస్‌పి ఉపాధ్యాక్షులు మందల వెంకటశేషయ్య,ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి,రఘునందరెడ్డి,మోహన్‌నాయుడు, తదితరులు పాల్గోన్నారు.



**కాకాణి పరామర్శ:**

మాజీ ఎంపిపి సీనియర్ టిడిపి నాయకులు ముక్కు కోటేశ్వరరావు మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను గురువారం మండల పరిధిలోని ఎగువమిట్ట గ్రామానికి వెళ్లి వారి కుమారుడు ముక్కు చంద్రశేఖర్‌ను పరామర్శించితన ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వేమారెడ్డి రఘునాందనరెడ్డి,కనుపూరు కోదండరామిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# జిల్లాలో 17వ తేదీ నుండి భూ పట్టాల పంపిణీ

**40వేల ఎకరాలకు పైగా పట్టాలు**
**పారదర్శకంగా పంపిణీ ప్రక్రియ**
**జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్**

**నెల్లూరు అర్బన్,నవంబర్16,ప్రభాతవార్త** జిల్లాలో 40వేల ఎకరాలకు పైగా భూములు సంబంధించి భూపట్టాలను పంపిణీ చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్ తెలిపారు. బుధవారం ఆయన వార్తతో మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు భూపట్టాలను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం అందజేసి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం ఈ నెల 17న మొదలై 25వరకు కొనసాగుతుందని జెసి ఇందులో భాగంగా జిల్లాలో 40వేల ఎకరాలను పైగా భూములు సంబంధించి భూపట్టాలను అందజేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం మేరకు 2023 సంవత్సరానికి ముందు నుండి ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటూ అప్పట్లో ధరఖాస్తు పట్టాలు పొందినవారికి ఆయా భూములకు సంబంధించి భూపట్టాలు అందజేస్తున్నామన్నారు. అదే విధంగా ఇనాం భూములు సాగు చేసుకుంటూ వెబ్ ల్యాండ్‌లో నమోదైన వారికి నూతనంగా అసైన్మెంట్ కమిటి ఎంపిక చేసిన లబ్ధిదారులకు చుక్కల భూమి 22ఎ జాబితాలో నుండి, తొలగించిన రైతులకు భూపట్టాలు అందజేయనున్నారు. 20సంవత్సరాలు పైగా ప్రభుత్వంలో సాగు చేసుకుంటున్నారు. నామ్ భూములు పొంది వాటిని సాగుచేసుకుంటున్నారు. 22ఎ నిషేదిత జాబితాలో భూములు ఉన్నవారు ఇప్పటివరకు ఆయా భూములకు సంబంధించి క్రయవిక్రయాలు జరుపుకోలేవవడం జరుగుతుందని జెసి తెలిపారు. ఈ నెల 17వ తేదీ సర్వేపల్లి నియోజకవర్గం సంబంధించి పొదలకూరులో ఆయా లబ్ధిదారులకు భూపట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.



# రాష్ట్ర కులగణన,స్పెషల్ ఆఫీసర్లకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం

**నెల్లూరు అర్బన్,నవంబర్16,ప్రభాతవార్త** ఈ నెల 27నుండి డిశంబర్ 3వరకు వారం రోజులపాటు జరిగే కులగణన సర్వేలో జిల్లాలోని 769గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ప్రతి ఒక్కరిని నమోదు చేయాలని కులగణన జిల్లా నోడల్ అధికారి,జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోనిజెడ్పి హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కులగణన 2023లో భాగంగా యంపిడిఓలు,తహశీల్దార్లు,స్పెషల్ ఆఫీసర్లు జిల్లా స్ధాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు శతాబ్ధ కాలం తర్వాత కులగణన కార్యక్రమం చేపడుతున్నామని,ఎక్కడా ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమంలో అందరూ సంపూర్ణ అవగాహన కల్పించుకుని, తదుపరి డివిజనల్,మండలస్థాయిలోని సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. క్లస్టర్ స్థాయి అధికారిపై గురుతర బాధ్యత ఉంటుందని,అందుకనుగుణంగా సచివాలయ సిబ్బంది,వాలంటీర్లతో ముందస్తు ప్రణాళిక రచించుకుని సిద్ధం కావాలన్నారు. సదరు కులగణనకు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఎటువంటి సంబంధి లేదని స్పష్టం చేశారు. అయాక్లస్టర్లలోని ప్రజలకు సర్వే గురించి ముందస్తు సమాచారం అందించాలన్నారు. జెడ్పిసిఇఓ చిరంజీవి మాట్లాడుతూ గతంలో నిర్వహించిన సర్వేలు కంటే క్యాస్ట్ సర్వే విభిన్నమైందన్నారు. సచివాయల సిబ్బంది ,వాలంటీర్లు అందరూ విధిగా హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 3రకాల ఈకెవైసిలు చేయాల్సి ఉంటుందని,వారి మొబైల్స్ ఇతర ఉపకరణాలు సర్వే మొదలయ్యే లోపు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లిన వారి విషయంలో ఓటిపి ద్వారా ఈకెవైసి చేయవచ్చునన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ,ఆర్‌డిఓలు మాలోల,శీనానాయక్,జిల్లా సంక్షేమ అధికారి వెంకటయ్య,ఐటిడిపిపిఓ మందా రాణి,ఎస్సీ సంక్షేమశాఖ డిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి-జనసేన పొత్తుతో వైకాపా గుండెల్లో గుబులు మెదలైంది

**నెలూ ్లరు,నవంబరు16 ప్రభాతవార్త-విద్య** తెలుగుదేశం-జనసేన పార్టీల పొత్తులతో అధికార వైకాపా గుండెల్లో ఓటమి గుబులు పట్టుకుందని తెలుగుదేశం పార్టీ నాయకుడు,మాజీ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో గురువారం ఇరు పార్టీల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నారాయణ మాట్లాడుతు తమ పార్టీల కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. అలాగే ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఓటర్ల జాబితాలో భారీగా దొంగ ఓట్లు ఉన్నాయని, వీటిని కార్యకర్తలు గుర్తించి ఏరి పారేయ్యాలని పిలుపునిచ్చారు. జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెనా న్రెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. అన్నీ వర్గాల, అన్నీ కులాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, మద్యతరగతి వారి బ్రతుకు దారుణంగా తయారైందన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశానంటుతున్నాయని, పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటినుండి క్రైం రేటు పెరిగిందని, రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుతసు_ందన్నారు. ప్రభుత్వాన్ని ఎదిరించిన వారిపై అక్రమ కేసులు పెడుతు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వైకాపాను ఓడించే సత్తా తమ పార్టీల కలయికకే ఉందన్నారు. ప్రజలు తమను ఆదరించి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుకలు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, ఏటూరి రవికుమార్, కారంపూడి కృష్ణారెడ్డి , కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సుందరరామిరెడ్డి, మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు.




# ఆడుదాం ఆంధ్రకు క్రీడాస్థలం పరిశీలన

**కోవూరు, నవంబరు 16 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో డిసెంబర్‌లో జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలకు సంబంధించి అనువైన క్రీడా మైదానాలను గురువారంకోవూరు నియోజకవరనగ ప్రత్యేకాధికారి , డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి.. ఎంపీడీవో శ్రీహరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో జరిగే ఈ క్రీడా పోటీలకు సంబంధించి క్రికెట్ , వాలీబాల్, షటిల్, ఖోఖో కబడ్డీ పోటీలకు సంబంధించి మండలంలో అనువైన క్రీడా మైదానాలను పరిశీలించడం జరిగిందన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, వశిష్ట ఆంగ్ల మాద్యమ పాఠశాల, గుమ్మలదిబ్బ, పాటూరు, ఇనమడుగు, లేగుంటపాడు, వేగూరు గ్రామాల్లో ఉన్న ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణాలను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, మధుసూదన్‌రావు, రమేష్‌బాబు, రమేష్, తదితరులు ఉన్నారు.



## ధ్యానం ద్వారా ఆత్మజ్ఞానం

## ప్రాణాయామం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం : రాజరాజేశ్వనాందస్వామి



సంగం నవంబర్ 16 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని తిరమనకొండపైన కొలువైవున్న శ్రీరాజరాజేశ్వరిదేవి కాశీవిశ్వేశ్వరస్వామి సన్నిధిలో శ్రీలలితరుద్రమహాయజ్ఞం 34 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా పీఠాదిపతులు రాజరాజేశ్వరనాందస్వామి భక్తులకు ఉపదేశం ఇచ్చారు. భగవంతుడు సర్వాంతర్యామి అనేక బ్రహ్మాండాలలో వ్యాపించి ఉన్నాడని, అణుజ్యోతుల రూపంలో కంటికి కనిపించకుండా విశ్వమంతా ప్రకాశిస్తున్నాడు. పార్వదేవి పంచభూతాలుగా విరాజిల్లుతున్నది. భగవంతుడు విగ్రహాలలో నామరూపాలతో విరాజిల్లుతున్నాడు. భక్తుల యొక్క విన్నపాన్ని స్వీకరిస్తాడు. ప్రతి జీవిలో జీవుడు, దేవుడు కలిసియున్నాడు. విగ్రహంలో దేవుడు ఒక్కడే ఉన్నాడు. బ్రహ్మాండంలో 84 లక్షల జీవరాసులు భగవత్‌స్వరూపంగా విరాజిలుతున్నాడు. ప్రతి వ్యక్తి తనను తాను భగవంతుడుగా గుర్తించాలంటే ద్యానం చేయడం, ప్రాణా యామం చేయడం ద్వారా మాత్రమే సాద్యమౌతుంది. ప్రాణాయామం మానవుడుకి 21 వేల 6 వందల శ్వాస ప్రక్రియ జరుగుతుంది. 21 వేల 6 వందల సార్లు శ్వాస జరిగితే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుంది. బత్తిడి పెరిగినందువల్ల శ్వాసప్రక్రియ తగ్గినందువల్ల అనారోగ్యాలకు గురౌతున్నారు. రోజు ఉదయం ఒక్క గంట ధ్యానం చేస్తే మనశాంతి, ఆరోగ్యం పొందవచ్చునని తెలిపారు. జగత్‌ని నడిపేది రాజరాజేశ్వరీదేవి అని తెలిపారు. ఆమెను లలితాసహస్రనామాలద్వారా పారాయణం చేస్తే కొర్కెలు నెరవేరుతాయని స్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## అరకొర వసతులతో ఉదయగిరి ఉపఖజానా కొత్త భవనం



**ఉదయగిరి, నవంబర్16, ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో నవంబర్ 9వ తేదీన అట్టహాసంగా ప్రారంభించిన ఉప ఖజానా కేంద్రం అరకొర వసుతలతో ఉందని స్థానికులు వాపోయారు. కాంట్రాక్టర్ పనులను పూర్తి కాకుండానే భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేసినట్లు ప్రారంభమై ఇన్నిరోజులైనా ఇప్పటివరకు అందుబాటులోకి పూర్తిస్థాయిలో ఇవ్వలేదని సిబ్బంది తెలిపారు. అంతే కాకుండా కాంట్రాక్టర్ పనులు త్వరతగతిన చేసే క్రమంలో బ్రిటీష్‌కాలం నాటి మరుగుదొడ్ల వసతులను తమకు అనుకూలంగా మలుచుకుని తామే నిర్మించినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. ఇదే క్రమంలో వింజమూరులో నిర్మించిన ఉప ఖజానా కేంద్రం పూర్తిస్థాయిలో అందులోకి వచ్చిందని కానీ ఉదయగిరి ఉపఖజానా కేంద్రం మాత్రం కనీసం మరుగుదొడ్లకు డోర్లు బిగించే కార్యక్రమం కూడా చేయలేదని కాంట్రాక్టర్ అలసత్వానికి నిదర్శనమని తెలిపారు. నవంబర్ 9వ తేదీన ప్రారంభించిన ఉప ఖజానా కేంద్రం సిబ్బందికి పూరిస్థాయిలో అందుబాటులోకి వచ్చే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలని పాత బిల్డిండ్‌లో అరకొర వసతులు ఇబ్బంది కరంగా ఉన్నాయని వెంటనే కొత్త బిల్డిండ్‌ను అందుబాటులోకి తీసుకుని రావానలి ఫించన్‌కు వచ్చే ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## రాపూరులో ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు

**రాపూరు, నవంబరు16ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో జాతియ గ్రంధాలయ వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగామూడవ రోజైన గురువారం గ్రంధాలయ ఉద్యమంలో కృషి చేసిన మహనీయుడు స్వర్గియ ఎస్ ఆర్ రంగనాధన్, అయ్యంకి వెంకటరమణయ్య గార్ల గురించి పాఠకులకు వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరు ప్రతి రోజు గ్రంధాలయానికివచ్చి విజ్ఞానాన్ని పెంపోందించు కోవాలని స్థానిక గ్రంధాలయ అధికారిణి జె.ధనమ్మ కోరారు. గ్రంధాలయ సహాయకుడు వెంకటేశ్వర్లు పలువురు పాఠకులు వున్నారు.

## రాపూరులో అయ్యప్ప స్వామి మండల అన్నదానానికి విశేష స్పందన

రాపూరు, నవంబరు16ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్బంగా నిర్వహిస్తున్న మండల కాల(41 రోజులు) అన్నదానం కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తునహజరైతున్నారు. అన్నదాన కార్యక్రమంలో మూడవ రోజైన గురువారం ఉదయం స్వామి వారి ఆలయంలో శ్రీగణపతి హోమం నిర్వహించి పలువురు స్వాములు మాలాధారణ చేసుకున్నారు. మద్యాహ్నం అయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు, స్వామి వారి భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీమహావిష్ణువు ధ్వజస్థంబం వద్ద అకాశ దీపం వెలిగించిన అనంతరం స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. తదుపరి మాలాధారణ చేసుకున్న స్వాములకు రాత్రి బిక్ష కార్యక్రమం నిర్వహించారు. మద్యాహ్నంబిక్ష కార్యక్రమానికి దాతలుగా సిద్దవరం పంచాయితీ కోటూరుపాడు గ్రామానికి చెంది పోట్టేళ్ళ ప్రసాద్, రాపూరుమండల జెసిఎస్ కన్వినర్ దందోలు నారాయణ రెడ్డి దంపతులు వ్యవహరించగా, రాత్రి బిక్ష కార్యక్రమానికి ఉభయకర్తలుగారాపూరు కాపువీధికి చెందిన వెలుగోటి శ్రీహరి రెడ్డి కుటుంభ సభ్యులు వ్యవహరించారు. పెద్ద ఎత్తున స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

## మండలంలో పలువురిని పరమార్శించిన చెన్ను తిరిపాల్ రెడ్డి



**రాపూరు, నవంబరు16ప్రభాతవార్త** రాపూరు మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను పెంచలకోన దేవస్థానంమాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి గురువారం పరమార్శించారు. గోనుపల్లి గ్రామానికి చెందిన వైసిపి నేత తుమ్మల మల్లిఖార్జున రెడ్డి గుండెపోటుతో బుదవారం మృతి చెందడంతో తిరిపాల్ రెడ్డి ముందుగా గోనుపల్లిలోని మృతుని నివాసానికివెల్లి వారి కుటుంభ సభ్యులను పరమార్శించారు. అకిలివలస గ్రామానిక చెందిన తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడుకొండ్లపూడి రాఘవ రెడ్డి తండ్రి కొండ్లపూడి పెంచల రెడ్డి ఇటీవల మృతి చెందడంతో తిరిపాల్ రెడ్డి అకిలివలసగ్రామంలోని రాఘవ రెడ్డి నివాసానికి వెల్లి వారి తండ్రి అంత్యక్రియాలలో పాల్గోని రాఘవ రెడ్డిని పరమార్శించారు. ఈయన వెంట వైసిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, బోజ్జనపల్లి సర్పంచ్ ఏటూరు నాగభూషణం రెడ్డి తదితరులున్నారు.

## రైల్వే రోడ్డు సచివాలయంలో వై ఎపి నీడ్స్ జగన్




**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి పట్టణం రైల్వే రోడ్డు సచివాలయంలో గురువారం వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి సంక్షేమ పథకాల పట్టిక బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కనపర్తి రాజశేఖర్, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, పందిటి కామరాజు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, పొనుగోటి అనూరాధ, వార్డు ఇన్‌చార్జులు అమరా శ్రీను, నున్నా మురళి, పవిత్రన్, తదితరులు పాల్గొన్నారు. ఈ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అన్న దానిపై అవగాహన కల్పించారు.

## కావలి అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించాలి



**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయిస్తే అళహరి సుధాకర్‌ను గెలిపించుకుంటామని జనసేన పార్టీ నేతలు తెలిపారు. కావలి పట్టణ శివాజీ సెంటర్‌లో జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్‌ను కట్ చేసి అందరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి రిషికేష్ మాట్లాడారు. జనసేన అంటే సుధాకరన్న అని తెలిపారు. 2024లో కావలి అసెంబ్లీ సీటును జనసేనకు కేటాయిస్తే సుధాకరన్నను గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్, కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్, రూరల్ ఇన్‌చార్జ్ గుడిపల్లి వెంకయ్య, బెల్లంకొండ మస్తాన్, ఆది, మంద శ్రీను, మల్లికార్జున్, జాన్, జిలాని, యూత్ కేర్‌టేకర్ పొప్పుల వర్మ, కృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కులగణన 2023కు సంబంధించి జిల్లా స్ధాయి సదస్సు



**నెల్లూరు అర్బన్, నవంబర్16, ప్రభాతవార్త** రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోతున్న కుల గణనకు ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పధకాలకు ఎటువంటి సంబంధం లేదని, ఎటువంటి అపోహలకు లోనుకావద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కులగణన, 2023కు సంబంధించి జిల్లాస్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, ఎన్‌జిఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాధ్ మాట్లాడుతూ ఈ నెల 27 నుండి కులగణన చేపట్టనున్నామని, ఇందులో ప్రజలు తెలియజేసిన వివరాలు మాత్రమే నమోదు చేయడం జరుగుతుందని, ఇందులో ఎటువంటి ఆధారాలు ఇవ్వవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. అదేవిధంగా కులగణన వలన ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఎటువంటి ప్రభావం ఉండదన్నారు. ఈ సర్వే ఫలితంగా కులాల వారీగా జనాభా, వారి సామాజిక, ఆర్థిక విద్య పురోభివృద్ధి తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్వే ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులందరికీ అవసరమైన శిక్షణ ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా సేకరించిన సమాచారం అత్యంత భద్రతతో ఉంచుతామన్నారు. ఈ విషయమై ఎటువంటి సూచనలు, సలహాలు, అభిప్రాయాలు తెలియజేయాలనుకుంటే క్యాస్ట్‌సర్వేఎన్‌ఎల్‌ఆర్ అనే వెబ్‌సైట్లో మెయిల్ పంపవచ్చునన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ఈ సర్వే నఇర్వహిస్తారని, ప్రత్యేకంగా తయారు చేసిన యాప్‌లో 34కాలమ్స్‌తో కూడిన ప్రోఫార్మాలో సమాచారం సేకరించి నమోదు చేస్తారన్నారు. జిల్లాలోని వివిధ కుల సంఘ నాయకులు వెంకయ్య, చెంచయ్య, శ్రీహరిరావు, మస్తానమ్మ తదితరులు కులగణన గురించి అభిప్రాయాలను తెలియజేశారు. జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య ఐటిడిఎపిఓ మందా రాణి బిసికులాలు, ఎస్టీ కులాల నమోదులో తీసుకోవాల్సి నజాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జంగమ్ కార్పొరేషన్ చైర్‌పర్స న్ శ్రీమతి ప్రసన్న, రాష్ట్ర అవుట్ సోర్సి ంగ్ ఉద్యోగుల కార్పొరేషన్ చైర్‌పర్స న్ సైదాని, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషన్‌సింగ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, ఎస్సీ సంక్షేమశాఖ డిడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించండి




**తోటపల్లిగూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త** మండలంలోని నరుకూరు నారాయణరెడ్డిపేట రహదారి మార్గంలో గురువారం శ్రీ శబరీ గిరీశ అయ్యప్ప స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు భోజన వితరణ గావించారు. ఈ సందర్భంగా దేవస్థానం స్థలదాత బంక యలమందరావు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయం ఏర్పాటు చేసేందుకు తాను ఉచితంగా 108 అంకణాల స్థలాన్ని అందజేసినట్లు తెలియజేశారు. ఈ ఆలయ నిర్మాణానికి దాదాపు ఒకకోటి 50 లక్షల రూపాయలు అవసరమై ఉన్నట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి తమ శక్తి మేరకు సహకారాన్ని, ధన, వస్తు రూపేన అందించాలని విజ్ఞప్తి చేశారు. 2021 సంవత్సరం నుంచి క్రమం తప్పకుండా కార్తీక మాసం ద్వారా అయ్యప్ప స్వామి భక్తులకు భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నామని, ఆ తర్వాత ప్రతి 365 రోజులు ప్రతి బుధవారం భక్తులకు భోజన వితరణ చేస్తున్నట్లు వారు తెలిపారు. అయ్యప్పస్వామి ఆశీర్వాదంతో దేవస్థానం నిర్మాణానికి పూనుకున్నామని, ఈ ఆలయ నిర్మాణానికి అయ్యప్ప స్వామి భక్తులు తమ స్థోమతకు తగ్గ ఒక్క రూపాయి నుండి విరాళాలు అందించి నిర్మాణానికి సహకరించాలని వారు కోరారు. విరాళాలు ఇవ్వవలసిన దాతలు ఈ ఫోన్‌పే 9703395295, దేవస్థానం అకౌంట్ నెంబరు 8333064949కు పంపాలని కోరారు.

## గ్రంధాలయ పితామహుల సేవలపై అవగాహన



**వింజమూరు నవంబర్ 16 ప్రభాతవార్త** వింజమూరులోని శాఖా గ్రందాలయం నందు 56 జాతీయ గ్రంధాలయ వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 14 వ తేది నుండి వారోత్స వాలు ఘనంగా ప్రారంభం అయిన విషయం పాఠకులకు విదితమే వారోత్స వాల నేపద్యంలో గ్రంధాలయం సుందరంగా అలంకరించారు. విజ్ఞాన సమపార్జనకు దోహదం చేసే వివిధ రకాల మ్యాగ్జైన్స్, డైలీ, వార, మా స, వార్షిక పత్రికలను పాఠకులకు అందుబాటులో వుంచినట్లు గ్రంధాలయ శాఖాధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. ప్రతి నిత్యం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలను నిర్వరామంగా కొనసాగిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా గురువారం స్దానిక గ్రందాలయంలో గ్రంధాలయ ఉద్యోమంలో పాల్గోన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్. రంగనాదన్, పాటూరు నాగభూషణం, అందంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరి సర్వోత్తమరావు తదితర మహానీయులు చిత్రపటాలను ఆవిష్కరణ చేయడంతోపాటు వారు అందించిన సేవలను విద్యార్దులకు వివరించినట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో విద్యార్దులు, తదితరులు పాల్గోన్నారు.

## ఏపీ నగర డబ్ల్యూఅండ్ డీసీ స్టేట్ డైరక్టర్‌గా మల్లిబోయిన ప్రభాకర్ నియామకం



నెల్లూరు సిటీ, నవంబర్ 16, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ నగర వెల్ఫేర్, డవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరక్టర్‌గా మల్లిబోయిన ప్రభాకర్‌ను నియమించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ ఆశీస్సులతో నెల్లూరు నగరానికి చెందిన మల్లిబోయిన ప్రభాకర్‌ని ఈ నియామకం జరిగింది. ప్రభాకర్ గురువారం మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్చం

## మట్టి మాఫియా బరితెగింపు..

## చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



**ఇందుకూరుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త** మండలంలో మట్టిమాఫియా బరితెగించి అనుమతులు లేకుండా మట్టి తవ్వివిక్రయిస్తూ కొందరు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని నరసాపురం గ్రామంలో బ్రిటీష్ కాలం నాటి దొరువును కొందరు అక్రమార్కులు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. గత కొంత కాలంగా దొరువును అధికారుల అండదండలతో కొంచెం కొంచెం పూడ్చ సాగారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహారించడంతో అక్రమార్కుల ఆగడాలు మితిమీరుతున్నాయి. అధికారుల ఆశీస్సు లు మెండుగా ఉండటంతో మట్టి దందా జోరుగా సాగిస్తూ సంవత్స ర కాలం నుండి దొరువును ఆక్రమిస్తూ అడ్డగోలుగా మట్టి తోలుతూ దొరువును ఆక్రమిస్తూ ఉన్నా ఏ అధికారి ప్రశ్నించిన దాఖలాలు లేవు. గురువారం ట్రాక్టర్లు పెట్టి మట్టిని తరలిస్తూ ఉండటంతో స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో మట్టి తోలకాలు ఆగాయి. పగలు, రాత్రి తేడా లేకుండా తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులకు మట్టి మాఫియా నుంచి భారీగా ముడుపులు అందడంతో చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మట్టి మాఫియాపై తగిన చర్యలు తీసుకోవాలని, మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకు తగిన చర్యలు చేపట్టి దొరువును అక్రమ చర నుంచి కాపాడాలని నర్సా పురం గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయంపై తహశీల్దార్ సుబ్బయ్యను అడగగా మట్టి తరలింపుల వ్యవహారంపై రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధం లేదని మట్టిని తరలిస్తుంటే మైనింగ్ అధికారులకు తెలపాలని తెలిపారు.

## సుపరిపాలన అందిస్తున్నందుకే జగన్ కావాలి




**వలేటివారిపాలెం నవంబరు 16, ప్రభాతవార్త** సుపరిపాలన అందిస్తున్నందుకే జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రా నికి మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని మండల ఎంపీపీ పి.మౌనిక, జెడ్పీటీసీ భారతిలు అన్నారు. మండ లం లోని చుండి సచివాలయంలో 'మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమం నిర్వహించారు. స్దానిక శాసనస భ్యుల మహీధర్‌రెడ్డి సూచనల మేరకు సర్పంచ్ ఇరపని సతీష్ నేతృత్వంలో జరిగన ఈ కార్యక్రమానికి మం డల వైసీపీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భ ంగా జెడ్పీటీసీ బారతి, ఎంపీపీ మౌనిక మాట్లాడుతూఅన్నిరంగాల్లో ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ఎంపీడీవో రఫీక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలుతీరును వివరించా రు. సభాధ్యక్షుడు వీరాసా ్వమి మాట్లాడుతూ 2014లో మాజీ సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు, 2019లో జగనన్న ఇచ్చిన హామీలు అమలు తీరు తెన్నులను ప్రజలకు వివరించారు. ఈ మేరకు ఈ వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. గత ప్రభుత్వ హామీలన్నీ హామీలుగానే మిగిలిపోయాయని రైతుల, డాక్రా మహిళల రుణమాఫీ ఏ విధంగా జరిగింది వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మాట తప్పకుండా మానిపే స్టోలో ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. అన్నిరంగాల్లో తెదేపా ప్రజలను వంచించినట్లు వీరా స్వా మి తెలిపారు. ఇచ్చిన మాట నిలబెడుతూ, నిరంతరం ప్రజల యోగక్షేమాలే పరమావధిగాపనిచేస్తున్నందునే మళ్లీ ఈ రాష్ట్రానికి జగన్ అవసరమని తన సుదీర్ఘ ఉపాన్యాసంలో వీరాస్వామి వివరించాఉ అనంతరం ర్యాలీగా బస్టాండ్ సెంటర్‌కి వెళ్లి మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వక్తలతోపాటు వైసీపీ నేతలు ఇంటూరి హరిబాబు, అనుమోలు వెంకటేశ్వర్లు, గురిజాల కిష్టయ్య, ఎంపీటీసీ యానాది, పూలిగుంట మా ల్యాద్రి, ఇరపని అంజయ్య, కామినేని నరసింహం, పూలిగుంట రమేష్, యాళ్ల శివకుమార్‌రెడ్డి తదితరులు వెళ్లి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గత ప్రస్తుత హామీలుతో కూడిన బుక్‌లెట్స్ ను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనిల్ కుమార్, డిజిటల్ అసిస్టెంటు లక్ష్మీ, సీనియర్ నేతలు ఇం టూరి హరిబాబు, ఇరపని రమేష్, లక్ష్మీనరసింహం, పర్రె అంకయ్య, దాచర్ల వెంకటరావు, టెంకం కొండల రావు, తదితరులు పాల్గొన్నారు.

## వంచనకు తావులేదు-మంచిని గమనించండి




**వలేటివారిపాలెం నవంబరు 16, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగనన్న పాలనలో వంచనకు తావులేదని, మంచిని గమనించాలని మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి అన్నారు. రాజకీ య, కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంతాలకు అతీతంగా పారదర్శక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆయన వివరించారు. గురువారం మండలంలోని అయ్యవారిపల్లెలో సర్పంచ్ దేగా బుజ్జి అధ్యక్షతన 'మానమ్మకం నువ్వేజగన్' కార య్రక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతిలు తమ నిరంతర ప్రసంగాలు కొనసాగిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఎందుకు అవసరమో వివరించారు. అనంతరం పరిటాల వీరాసా ్వమి మాట్లాడుతూ జగనన్న ఎన్నికల మానిపాస్టోలో చెప్పిన హామీల మేరకు ప్రతి కుటుంబానికి పలు సంక్షేమపథకాల ద్వారా సుమారు ఏడాదికి 2లక్షలు దాక లబ్ది చేకూరిందన్నారు. ఇందుకు సంబందించిన లబ్దిదారులు జాబితాను ప్రదర్శించారు.
2014లో మాజీ సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు, 2019లో జగనన్న ఇచ్చిన హామీలు అమలు తీరు తెన్నులను ప్రజలకు వివరించారు. రైతుల రుణ మాఫీ చేస్తామన్న హామీ ఎన్ని మలుపుతిరిగిందో చివరకు ఏమైందో ప్రజలు ఒక్కసారి గమనించాలని కోరారు. అదేవిధంగా పొదుపు మహిళల రుణమాఫీలో పసుపు కుంకుమ పాత్రను వివరించారు. నిరంతరం ప్రజల యోగక్షేమాలే పరమావధిగాపనిచేస్తున్నందునే మళ్లీ ఈ రాష్ట్రానికి జగన్ అవసరమని తన సుదీర్ఘ ఉపాన్యాసంలో వీరాస్వామి వివరించారు. నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్డీ సుమంత్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వైసీపీ సీనియర్ నేతలు ఇంటూరి హరిబాబు, అనుమోలు వెంకటేశ్వర్లు, , బాపతు మాలకొండారెడ్డి, గురిజాల కిష్టయ్య, కుంబాల క్రాంతికుమార్, బచ్చు మాల్యాద్రి, టెంకం కొండలరావు, మాజీ సర్పంచ్‌లు వరికూటి సంజీవరెడ్డి, ప్రగడ వెంకటేశ్వర్లు, అమ్మపాలెం సర్పంచ్ ఓబులకొండయ్య, బచ్చు రోశయ్య, బుచ్చ వెంగలరావు, దళితనేతలు గుర్రం పున్నయ్య, లింగాబత్తిన మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి చక్రస్నానం, విశేష పూజలు



**కావలి రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి కళుగోళమ్మపేటలో స్వర్గీయ దుగ్గిశెట్టి మాలకొండయ్య, ఆయన సతీమణి దుగ్గిశెట్టి లక్ష్మీకాంతమ్మలచే నిర్మించబడిన అయ్యప్పస్వామి దేవస్థానంలో శబరిమలైలో అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రారంభించిన సందర్భంగా గురువారం అయ్యప్పస్వామికి చక్రస్నానం, విశేష పూజలు నిర్వహించారు. చక్రస్నానానికి మోతిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఉభయకర్తగా వ్యవహరించగా విశేష పూజలకు గుర్రం వెంకటేశ్వర్లు, వారి సతీమణి కల్పనలు ఉభయకర్తలుగా వ్యవహరించారు. పడిపూజకు మారంరెడ్డి శివన్నారాయణరెడ్డి, వారి మిత్ర బృందం ఉదయకర్త లుగా వ్యవహరించారు. దేవస్థానంలో ఉదయం బిక్ష, మధ్యాహ్నం సద్దిని గుర్రం వెంకటేశ్వర్లు ఏర్పాటు చేశారు. సాయంత్రం బిక్ష మారంరెడ్డి శివన్నారాయణ, మాధవస్వామి, వారి బృందం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు దుగ్గిశెట్టి మాధవి, దుగ్గిశెట్టి జైచంద్ర, దుగ్గిశెట్టి నవీన్, దేవస్థాన కమిటీ సభ్యులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, భవనాసి కృష్ణస్వామి, గురుస్వాములు వాకాటి మాల్యాద్రి నరసింహస్వామి, కంచర్ల కళ్యాణ్‌చక్రవర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బోగోలులో గ్రంధాలయ వారోత్సవాలు



**బిట్రగుంట, నవంబరు 16 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని మండల పరిషత్ ప్రాథమిక పాంశాలలో గురువారం 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ పితామహులైన రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్యల సంస్మరణ సభ జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు యం. రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు రాధయ్య, ఎస్.కె. ఆరిఫ్, లైబ్రేరియన్ శశిలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజిని సందర్శించిన మలేసియా యూనివర్శిటీ బృందం



**బిట్రగుంట, నవంబరు 16 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలని గురువారం మలేసియా యూనివర్శిటీ అధికారులు డాక్టర్ మహ్మద్ అబ్దుల్ కరీం, డాక్టర్ మహ్మద్ ఆరీఫుల్లా బృందంసందర్శించింది. విద్య, పరిశోధన అంశాలపై పరస్పరం సమాచారం, సహకారం ఇచ్చి పుచ్చుకోవడానికి కావాల్సిన అంశాన్ని వీరు చర్చించారు. ఇటీవల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలని అటానమస్ యూనివర్శిటీ మార్పు చేసిన నేపధ్యంలో ఈ కళాశాలలో విభాగాలధిపతులైన కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వీరనారాయణరెడ్డిలతో పాటు విభాగాలధిపతులతో సమావేశమై పలు విషయాలను చర్చించారు. మలేసియా యూనివర్శిటీ అధికారులు మాట్లాడుతూ విద్యా పరిశోధన అంశాలలో ఇచ్చిపుచ్చుకునే దోరణిలో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మలేసియా యూనివర్శిటీలో శిక్షణ ఇచ్చిందుకు అంగీకారం తెలిపారు. కళాశాల పరిపాలనాధికారి రమణారెడ్డి కూడా పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువగా మెరుగైన పోస్టల్ సేవలు



**సంగం నవంబర్ 16 ప్రభాతవార్త** తపాలాశాఖలో మహిళా సమ్మాన్‌సేవింగ్స్, సర్టిఫికేట్, సేవింగ్స్, సుకన్య సమృద్ధియోజన, పోస్టల్‌లైఫ్ ఇన్సూరెన్స్ ఐపిపిబి బ్యాంకింగ్ సేవలు స్టాంప్స్ కలెక్షన్, మెయిల్స్, పార్సెల్ వంటి పథకాలు ఉంటాయని వాటిని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళి ప్రజలను భాగస్వాములను చేయాలని ఆత్మకూరు సబ్‌డివిజన్ అసిసె ంట్ సూపరింటెండ్ంట్ అహ్మద్ హుసేన్ అన్నారు. గురువారం సంగం ఉప తపాలా కార్యలయంలో అనుమసముద్రంపేట, గుంపర్లపాడు, సంగం గ్రామీణ పోస్టల్ ఉద్యోగులతో ఆయన అవగాహన సమావేశం నిర్వహించారు. సబ్‌డివిజన్ స్థాయి గ్రామీణ తపాలా ఉద్యోగులు పోస్టలు సేవలు గురించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఐపిపిబి మేనేజర్ సుదాకర్ మాట్లాడుతు మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం బ్యాంకింగ్ సేవలందించాలన్న లక్ష్యంతో ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సంగం పోస్టు మాస్టర్ కె.అనుదీప్, మెయిల్‌ఓవర్ సీర్ సిహెచ్. వెంకయ్య, జిడిఎస్ స్టాఫ్, స్దానిక ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో లబ్దిదారులకు అందేలా పర్యవేక్షించాలి



**బిట్రగుంట, నవంబరు 16 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలతో పాటు పలు సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులైన లబ్దిదారులకు అందేటట్లు అధికారులు పర్యవేక్షించాలని ఎంపిపి మేకల సుజాత ఆదేశించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సమావేశ మందిరంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో సంక్షేమ పథకాల పట్టికలను ప్రదర్శించడం జరుగుతుందని వాటి ద్వారా పంచాయతీ, సచివాలయ కార్యదర్శులతో పాటు మండల స్థాయి అధికారులు కూడా పథకాలు అర్హులకు అందుతున్నాయా అనే విషయంపై పర్యవేక్షించాలన్నారు. నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కావలి కాలువ కింద ఆయకట్టు రైతులు వరిసాగుకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసేలా ప్రజా ప్రతినిధులు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. వరి పంటకు అదునుదాటిపోయింది కనుక సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతారని అందుకు ముందుగా గ్రామాలలో రైతులకు ఈ విషయంపై వివరించి పెసర, మినుము వంటి పంటలు వేసుకునేలా సూచించాలన్నారు. సమావేశంలో జక్కేపల్లిగూడూరు గ్రామంలో రీసర్వే అనంతరం కొత్తగా వచ్చిన పట్టాదార్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సమావేశంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, సచివాలయ, పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయాలి

**కోవూరు, నవంబరు 16 ప్రభాతవార్త** : విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయడం ద్వారా వారిలో దాగి ఉన్న అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో గురువారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయులు ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరామణయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉర గంథాలయాల్లో మహనీయులకు సంబంధించిన అనేక చరిత్ర పుస్తకాలు ఉన్నాయని, విద్యార్థులు వాటిని పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయంలో మహనీయులకు సంబంధించి గ్రంథాలు ఎన్నో ఉన్నాయని, అటువంటి వాటిని విద్యార్థులు పూర్తిగా చదువుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా శివకుమార్‌ను లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి శాలువా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఆర్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు కె. భారతి, ఉపాధ్యాయులు పద్మరేఖ, రజిత, తదితరులు ఉన్నారు.

## సీఐను సత్కరించిన వెలుగు అధికారులు

**కోవూరు, నవంబరు 16 ప్రభాత వార్త** : కోవూరు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డి. వెంకటే శ్వర రావును గురువారం వెలుగు ఏపీఎం వెంకటస్వామి శాలువా, స్వీట్లతో ప్రత్యేకంగా అభినందిం చారు. సీసీలురాము, సౌరీ, వెలుగు వీఏవోలు ఉన్నారు.



## గ్రంధాలయ పితామహులకు ఘన నివాళి



**కావలి రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త** 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కావలి వెంగళరావునగర్‌లోని ప్రభుత్వ శాఖ గ్రంధాలయంలో గురువారం గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులైన ఎస్.ఆర్.రంగనాధన్, అయ్యంకి వెంకట రమణయ్య, దార్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంధాలయాధికారిణి ఎస్.సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, రాష్ట్ర గిరిజన జాగృతి సేవా సంస్థ ఉపాధ్యక్షులు జె.కనకయ్యలు పాల్గొని మాట్లాడారు. ఎంతో మంది గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొనడంతో గ్రంధాలయాలను సాధించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ రోజు గ్రంధాలయాలు వున్నాయంటే ఆ మహానుభావుల పుణ్యఫలితమేనన్నారు. విద్యార్థులు, యువకులు తరచుగా గ్రంధాలయాలను సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, గ్రంధాలయ సిబ్బంది ఈశ్వరయ్య, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో యం.జె.మాణిక్యరావు వర్దంతి కార్యక్రమం




**కావలి రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలోని శంకరన్ హాలులో గురువారం యం.జె.మాణిక్యరావు 15వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి యాక్టా అధ్యక్షులు కొండ్రు మోహన్‌రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్‌రెడ్డి, యాక్టా నాయకులు ఐ.సదాశివరెడ్డి, డాక్టర్ పి.శ్రీనివాససాయిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యం.జె.మాణ క్యరావు ఆశయాలు, అధ్యాపకులకు వారు సాధించి పెట్టిన విజయాలు గురించి చర్చించారు. రాష్ట్రం నలుమూలల నుంచి 64 మంది ఎయిడెడ్ అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కావలి జవహర్ భారతి అధ్యాపక సంఘం నిర్వహించింది.

## అందరి సంక్షమం కోసం మళ్లీ జగనే రావాలి



**వరికుంటపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త** : రాష్ట్రంలోని అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం వైఎస్ జగనమోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులులు అన్నారు. మండలంలోని కాంచెరువు సచివాలయం లో సర్పంచ్ మందలపు మల్లిశ్వరి అధ్యక్షతన ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామిలలో ప్రతి హామిని నేరవేర్చారని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం సిఎం జగన్ అమలు చేస్తున్న కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్ మాట్లాడుతూ చిత్తశుద్దితో రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా జగనన్న పాలన సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి సంక్షేమ పథకాల ప్రదాతగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారనీ కొనియాడారు. సంక్షేమ పథకాలకు సంబందించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం బస్‌స్టాండ్ సెంటర్ వైకాపా జెండానుఎగురవేసారు. ఈ కార్యక్రమములో మండల జెసిఎస్‌కన్వీనర్ బొడ్డువెంకటేశ్వర్లురెడ్డి, వైస్ ఎంపీపీ చెంచలమధు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ జిలానీ భాష, సర్పంచ్‌లు బండారు రమణమ్మ, శేషంనాగభూషణం, కుమ్మిత ప్రతాప్‌రెడ్డి, కొండెపోగు దిలీప్‌కుమార్, ఎర్రమల ప్రభాకర్, పేర్ణంపాటి పెద్దమౌలాలి నేతలు బండారువెంకటరత్నం, చెన్నరాయుడు, గవదకట్లమల్లికార్జున, బొల్లా మురళిఆవులయ్య, పి. తిరుపతిరెడ్డి, రమేష్, యర్రగూటి మాలకొండారెడ్డి, గంగవరపుసురేష్, మహిళ నేతలు యేదుపాటి సరోజనమ్మ, బత్తిన కొండమ్మ పంచాయతీ కార్యదర్శి దస్తగిరి మౌలాలి, అగ్రికల్చర్ అసిస్టెంట్ మిట్టా ఆదిత్య, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉప్పుటూరి బాలగంగులు తదితరులు పాల్గొన్నారు.

## కుడుములదిన్నిపాడు సిపిసియస్‌లో 70వ అంతర్జాతీయ సహకార వార్షికోత్సవాలు



**కలిగిరి, నవంబర్16, ప్రభాతవార్త;**70వ అంతర్జాతీయ సహకార బ్యాంకుల వారోత్సవాలులో బాగంగా గురువారం కలిగిరి మండలం కుడుములదిన్నిపిడు పిఎసియస్‌లో అంతర్జాతీయ వారోత్సవాలు జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగా కావలిడివిజనల్ కోఆపరేటివ్‌అదికారి తిరిపాలురెడ్డి, సబ్‌డివిజనల్ అదికారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సొసైటీ అధ్యక్షులు ములకా శ్రీనివాసులురెడ్డి పిఎసియస్ సిఇఓ ఖాజామస్తాన్ తదితరులు తిరిపాలురెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తిరిపాలురెడ్డిమాట్లాడుతూ రైతుసోదరుల సహకారంతో నడిచే సహకార బ్యాంకుల్లో రైతులచే నడిచే ఈ సహకార బ్యాంకులు రైతులకోసం వారి అభ్యున్నతికోసం పనిచేస్తున్నాయ న్నారు. రైతులు కూడా బ్యాంకు అబివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను సకాలంలో చెల్లించి ఇటు అదికారులకు, బ్యాంకుల అబివృద్ధికి తమ సహకారం అదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి వైసిపి మండల పార్టీకన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, పిఎసియస్ సిఇఓ ఖాజామస్తాన్, పలువురు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళ సూత్రాలు బహుకరణ

**బిట్రగుంట, నవంబరు 16 ప్రభాతవార్త** బోగోలు మండలం చెంచులక్ష్మీపురం గ్రామంలో గురువారం ఏసుపోగు సీతారామయ్య దంపతు లకు చెందిన ద్వితీయ పుత్రుడు కిషోర్, సౌం దర్య వివాహ సందర్భంగా పిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మ న్ పసుపులేటి సుధాకర్‌రావు ఆదేశాల మేరకు వధూవరులకు మంగళసూత్రాలను బహుకరిం చారు. ట్రస్ట్ ప్రతినిధి పసు పులేటి వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

**కోవూరు, నవంబరు 16 ప్రభాతవార్త** : పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారి అభివృద్ధి కొరక అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని నేతలు పేర్కొన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని 5వ సచివాలయంలో గురువారం ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి.. మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అలవిగాని హామీలు ఇచ్చారే తప్ప ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. రైతులను ఇబ్బంది పెట్టడమే కాకుండా ప్రభుత్వ పథకాలు అందాలంటే కమీషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుత వైసీపీ పాలనలో పాదయాత్రలో ప్రజలు ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అర్హత ఉంటే పార్టీలకు అతీతంగా ఇంటి ముందుకే ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి టంచన్‌గా చెప్పిన తేదీకే ప్రభుత్వ పథకాలు వారి వారి ఖాతాలో జమచేసిన పరిస్థితి కేవలం ఆంధ్రప్రదేశ్‌దే అన్నారు. ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను మిగతా రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకుని తమ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో కూడా ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయంలో గడపగడపకు వెళ్లిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుత వైసీపీ పాలనలో ప్రతి ఇంటికి ఎమ్మెల్యేలు వెళ్లి ఆ ఇంటిలో ప్రభుత్వ పథకాలు ఏ మేరకు మంజూరు అయ్యాయో, ఒక వేళ రాకపోతే వారికి ఏ కారణం చేత రాలేదో అనే వివరాలను వారి వివరించే పరిస్థితి ఉంది. ఇటువంటి మంచి పథకాలు ప్రజలకు అందజేసిన ప్రభుత్వాన్ని ప్రజలు మరలా ఆదరించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. దత్త పుత్రుడు పవన్‌కళ్యాణ్ , ప్రతిపక్షాలు చెప్పే మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అంతకుముందు పార్టీ జెండాను నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు సుధాకర్, ఉపసర్పంచ్ మైనుద్దీన్, నేతలు చిరంజీవి, కె. ప్రసాద్, శ్రీధర్, అంజన్‌రావు, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, భాస్కర్, గంగవరం ఉపసర్పంచ్ మోషా, ప్రసాద్, సుధీర్, జుబేర్ బాషా, పెద్దసంఖ్యలో నేతలు ఉన్నారు.

## నాన్ బెయిలబుల్ కేసులో ముద్దాయి అరెస్టు

**కోవూరు, నవంబరు 16 ప్రభాతవార్త** : కోవూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలోని విడవలూరు మండలం అలగానిపాడు మండలంకు చెందిన బి. ఆదెయ్య అనే ముద్దాయి నాన్ బెయిలబుల్ కేసులో దొరక్కుండా తిరుగాడుతున్నాడని కోవూరు సెబ్ సీఐ నరహరి తలెఇపారు. ఈ మేరకు అతనిపై ప్రత్యేక నిఘా వేసి గురువారం అలగానిపాడులో అరెస్టు చేయడం జరిగింద న్నారు. ఈ మేరకు నిందితుడిని కోవూరు కోర్టులో హాజరు పరచగా.. రిమాండ్‌కు తరలిస్తూ న్యాయ మూర్తి ఆదేశాలు ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



## ప్రతి అడుగు ప్రజల కోసం.. స్పందన కరువు



**కోవూరు, నవంబరు 16 ప్రభాతవార్త** : కోవూరు మండలం పడుగుపాడు ప్రాంతంలో గురువారం కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రతిఅడుగు ప్రజలకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే దినేష్‌రెడ్డి ప్రజల వద్ద ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నా ప్రజలు మాత్రం వాటికి స్పందించిన దాఖలాలు లేవు. తమ ప్రభుత్వంలో అవి చేశాం.. ఇవి చేశాం అని ప్రజలకు వివరిస్తున్నా వారు మాత్రం వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ ప్రభుత్వంలో మాకు అన్నీ పథకాలు వస్తున్నాయని ప్రజలే పేర్కొనడం గమనార్హం. గత 54 రోజులుగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా ప్రజల నుంచి ఆశించిన మేర స్పందన కానరాకపోవడం గమనార్హం. ప్రధానంగా కోవూరు నియోజకవర్గంలో వర్గ విభేదాలు ఉండడం, ఉన్న మూడు వర్గాలు ఎవరికి వారే యమునాతీరం అనే విధంగా ఉండడంతో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలకు సూటిగా వివరించే నాధుడే కరువయ్యారు. ఒకవైపు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి తనదైన శైలిలో ముందుకు సాగుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. మరోవైపు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి ఉన్నా ఆయన వర్గీయులు మాత్రం పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. దీంతో గతంలో తెలుగుదేశం పార్టీకి మంచి పట్టు ఉన్న గ్రామాలు కూడా ప్రస్తుతం వైసీపీకి ఊతం ఇచ్చే గ్రామాలుగా మారిపోయాయి. ఇప్పటికైనా వర్గ విభేదాలు మానుకుని ఒకే వర్గంగా ముందుకు సాగితే రానున్న ఎన్నికల్లో మంచి పోటీ ఇచ్చే పరిస్థితి ఉందని సీనియర్ పార్టీ నాయకులు పేర్కొనడం గమనార్హం.

## సమాదుల తోటను పరిరక్షించండి



**ఉదయగిరి, నవంబర్16, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో వైసీపీ మండల కన్వీనర్ గానుగపంటపల్లి ఓబులరెడ్డితో బర్దిట్ మెమోరియల్ సెమినార్ చర్చ్ సభ్యులు నల్లిపోగు ప్రసాద్, తహశీల్దార్ తానా శ్రీనివాసులరెడ్డికి క్రైస్తవ స్మశానం గురించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ దుత్తలూరు – సీతారామపురం హైవే నెం167బిజి విస్తరణలో భాగంగా నల్లిపోగు ప్రసాద్ కుటుంబసభ్యుల సమాదులతో పాటు మరో 40సమాదులు తీసివేసే ప్రమాదం ఉందని అలా కాకుండా హైవే అథారిటీ వారు మరో మార్గం చూడాలని ఆయన తెలిపారు. క్రైస్తవులమైన మాకు సమాదుల తోట చాలా పవిత్రమైనదని ఆ పవిత్రతను కాపాడే విధంగా హైవే వారికి వివరించవలసిందింగా తహశీల్దార్‌ను కోరామని తెలిపారు. ఎలాంటి నోటీసులు లేకుండా తమ ఇష్టానుసారంగా సమాదులను తొలగించడం తగిన చర్య కాదని ఈ విషమయై జిల్లా ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను సంప్రదిస్తామని తెలి పారు. ఈ.జోషి, వైస్ ప్రసిడెంట్ ఆర్.రోశయ్య, ఈ.గ్లాడిస్టోన్, బి.మనోహర్, బి.స్వరూ ప్, జి.పవన్, ఎన్.పవ న్, ఎన్.యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి వ్యవసాయకళాశాల అసోసియేట్ డీన్‌గా డాక్టర్ టి.గోపికృష్ణ



**ఉదయగిరి, నవంబర్16, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కరుణాసాగర్ సాధారణ బదిలీలలో భాగంగా గుంటూరులోని విశ్వ విద్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కళాశాల వ్యవసాయ విస్తరణ విభాగం అదిపతిగా పనిచేస్తున్న డాక్టర్ టి.గోపికృష్ణ శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్‌గా అధనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేసి కళాశాలను ఉత్తమ కళాశాలగా తీర్చి దిద్దడానికి సిబ్బందితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. కళాశాల ప్రారంభం నుండి ఇక్కడే ఉన్న తనకు స్థానిక పరిస్థితులపై అవగాహన ఉందని అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేసుకుంటూ విద్యార్థుల అభ్యున్నతిని పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు, మరిము బోధనేతర సిబ్బంది పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## నాన్‌డెల్టా ప్రాంత రైతుల అభ్యున్నతి కోసం న్యాయం పోరాటం చేస్తాం




**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** సోమశిల జలాశయం నీటి కేటాయింపులలో నాన్‌డెల్టా రైతులకు తీరని అన్యాయం జరిగిందని మెట్ట ప్రాంత రైతులతో న్యాయ పోరాటం చేస్తామని సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు హెచ్చరికలు చేశారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరులో జరిగిన ఐఎబి సమావేశంలో నెల్లూరు పెద్దలందరూ ఏకమై డెల్టా, నాన్‌డెల్టాలుగా రైతులను విడదీసి నాన్‌డెల్టాకు అన్యాయం చేశారన్నారు. ఎందుకు ఈ వివక్ష అని ప్రశ్నించారు. డెల్టా ప్రాంతానికి చెందిన వారే రైతులా నాన్ డెల్టా వారు రైతులు కాదా అని ఆయన ప్రశ్నించారు. సోమశిల జలాశయంలో వున్న నీటిని ప్రతిసారి మొదటి, రెండో క్రాప్‌కు డెల్టా వారికే నీరు వదులుతున్నారన్నారు. మెట్ట ప్రాంత రైతులను పట్టించుకోరా అని ప్రశ్నించారు. మెట్ట ప్రాంతానికి సంబంధించి మూడు లక్షల ఎకరాల ఆయకట్టు వుందని తెలిపారు. వీటిని పండించుకునే రైతుల పరిస్థితిని ఆలోచించకుండా నీటి కేటాయింపులు జరపడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కూడా అల్లూరుకు నీటిని కేటాయించమనడం మంచిపద్ధతి కాదన్నారు. మెట్ట ప్రాంతాలుగా వుండే దగదర్తి, బోగోలు, కావలి, జలదంకి మండలాల రైతాంగానికి ఈ ఎమ్మెల్యే ఏమి సమాధానం చెబుతారని నిలదీశారు. నీటి కేటాయింపులో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు మెట్ట ప్రాంత రైతులు గురించి మాట్లాడకపోవడం దారుణమన్నారు. త్వరలో మెట్ట ప్రాంత రైతులతో కలిసి ఒక నిర్ణయం తీసుకొని అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు కూడా సిద్ధంగా వున్నామన్నారు. గతంలో సోమశిల జలాశయంలో 30 టియంసిలు నీరు వున్నా తాగునీటితో పాటు అన్ని ప్రాంతాలకు నీటిని సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఇప్పుడు అందరు డెల్టా రైతుల్ని ఆదుకునేలా చర్యలు చేపట్టడం దురదృష్టకరమన్నారు. ఆయకట్టుదారులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణకు శ్రీకారం చుడతామన్నారు.

## నవంబర్27 నుండి ఉదయగిరిలో కులగణన సర్వే



**ఉదయగిరి, నవంబర్16, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గ్రామాలలో నవంబర్ 27వ తేదీ నుండి డిశంబర్ 3వ తేదీ వరకు కుల గణన సర్వే జరుగు తుందని ఎంపిడివో డి.ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయగిరి మండల పరిధి లోని గ్రామాలలో గల 12సచివాలయాలకు 6మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆమె తెలి పారు. ప్రతి ఒక్క అధికారి తమకు కేటాయించిన రెండు సచివాలయాలను పర్యవేక్షించే విధంగా చేస్తారని తెలిపారు. కులగణన సర్వేను సచివాలయ సిబ్బంది, వా లంటీర్లుసమన్వయ సహకారంతో ప్రత్యేక అధికారులు పూర్తి చేపే విధంగా 12సచివాలయాలను జీవో జారా చేయడం జరిగిందని తెలిపారు. ఈ సచివాలయాలకు అప్పసముద్రం, కొండయ్యపాలెం, ప్రత్యేక అధికారి మల్లికార్జున, తిరుమలాపురం, వెంగలరావునగర్ ప్రత్యేక అధి కారి తోట శ్రీనివాసులుకు ఉదయగిరి1, ఉదయగిరి2 ఏ.శ్రీనివాసరాజు, కృష్ణంపల్లి, నేలటూరు డి.శ్రీనివా సరా వు, బనగానపల్లి, శకునాలపల్లి ఏ.ఆంజనేయులు నాయక్, ఉదయగిరి3, జి.చెరువుపల్లి ఎండి ఖాజా రెహ్మతు ల్లాలను నియమించినట్లు ఆమె తెలిపారు. ఉదయగిరి మండల పరిధిలోని ప్రజలు ఆయా సచివాలయాల పరిధిలో కులగణన సర్వేకు సహకరించవలసిందిగా ఆమె తెలిపారు.

## ఉదయగిరి తహాశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ



**ఉదయగిరి, నవంబర్16, ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆర్డిఓ మధులత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులను పరిశీలించి తహాశీల్దార్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. మండలంలో జరుగుతున్న భూ రీసర్వే, జగనన్న శాశ్వత భూహక్కు, ఓట్ల వెరిఫికేషన్ కార్యక్రమాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు తమకు ఇచ్చిన టార్గెట్లను ఖచ్చితత్వంతో పూర్తిచేసి ప్రజలు ఏ సమస్యా లేకుండా చూడాలని ఆమె సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాల రైతులు, కొన్ని భూ సమస్యల గురించి ఆర్డివో దృష్టికి తీసుకుని రాగా ఆమె వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. తగిన సమయంలో సమస్య పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకుని రావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సిబ్బంది, విఆర్వోలు, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## శ్రామికనగర్లో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు నవంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజను, శ్రామికనగర్‌లో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు గురువారం ప్రారంభించారు. అనంతరం ఆ డివిజను పరిధిలోని చంద్రబాబునగర్, గాజువాక, వైఎస్సార్‌నగర్, శ్రామికనగర్లలో నివాసం ఉంటున్న దాదాపు 200 వందల కుటుంబాలు శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలను సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డివిజను చాలా పెద్ద ప్రాంతమని, సామాన్య, మధ్య తరగతి, పేద కుటుంబాలు ఎక్కువగా నివసించే ప్రాంతమని, ఈ ప్రాంత ప్రజలందరికీ తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేందుకు ఈ కార్యాలయం ఎంతో ఉపయోగం ఉంటుందని, అందు కోసం దీనిని ప్రారంభించామన్నారు. శ్రామికనగర్ టీడీపీ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మారాలని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఏ అవసరం వచ్చినా ఇక్కడ కార్యాలయానికి వస్తే సమాధానం చెపుతారని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజా నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నావూరు శైలేంద్రబాబు, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, మన్నేపల్లి రఘు, కనపర్తి గంగాధర్ బద్దెపూడి నరసింహగిరి, చేజర్ల మహేష్, బత్తల కృష్ణ, కూకటి హరియాదవ్, యానాదయ్య, అస్లం, బ్రహ్మారెడ్డి, పిగిలం నరేష్, బైనబోయిన శేషుయాదవ్, హజరత్‌నాయుడు, లక్ష్మిరెడ్డి, అద్దంకి కృష్ణ, ఉమేష్‌నాయుడు, చిన్న మస్తాన్, కోటిరెడ్డి, యానాదిరెడ్డి, షంషుద్దీన్, రియాజ్, తోట సునీల్, శ్రీనివాసులు, అశోక్, విగ్నేశ్వరరావు, నాగేశ్వరరావు, మస్తాన్, ఓబుల్‌రాజు, రాముడు, లక్ష్మణుడు, రాజు, రాజేష్, అజయ్, సురేష్, డిల్లీబాబు, అయ్యప్ప, విజయమ్మ, ప్రభావతి, లత, బేగం, రుక్మిణి, దుర్గ, మురగ, వసంతమ్మ, జ్యోతి, మస్తానయ్య, సుభాని, వెంకటేష్, సుబ్రమణ్యం, ఝాన్సీ, శివారెడ్డి, శీను, ప్రసాద్‌నాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, పుల్లయ్య, మహేష్, సమీరా, ఫాతిమ, గుల్జార్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాతవార్తకు స్పందన



**విడవలూరు, నవంబర్16, ప్రభాతవార్త** తహశీల్దార్ కార్యాల యంలో సమాచార హక్కు చట్టం ద్వారా నియమింపబడిన పౌర సమాచార అధికారుల బోర్డు, డివిజన్, పేరులపైసమాచార బోర్డుతో ప్రజలకు తంటాలు అనే కథకం(ప్రభాతవార్త)లో ప్రచురించడంతో స్పందించిన డిప్యూటీ తహశీల్దార్ భానుప్రకాష్ బోర్డును తొలగించి నూతన బోర్డును ఏర్పాటు చేశారు.

## చంద్రబాబు పాపం పండి జైలుకు వెళ్లాడు



**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాపం పండి జైలుకు వెళ్లాడని, కుంటి సాకులు చెప్పి బెయిల్ మీద బయటకు వచ్చాడని, మళ్లీ జైలుకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 11వ వార్డులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని తనదైన శైలిలో చంద్రబాబునాయుడు, టిడిపి నేతలపై విమర్శనాస్త్రాల్ని సంధించారు. చంద్రబాబునాయుడు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని నిరూపించుకోవాలని సవాల్ చేశారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల కరపత్రాల్ని పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని తెలియజేశారు. ఏ ఇంటికి వెళ్లినా జగనన్న పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా వున్నారన్నారు. కొవిడ్‌లో కానరాని ప్రతిపక్ష పార్టీల నేతలు ఎన్నికలు దగ్గర పడుతుండటంతో బయటకు వచ్చి వైసిపి పార్టీ మీద, ప్రజాప్రతినిధుల మీద బురదజల్లడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు అవినీతి అందరికి తెలుసునన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించుకోవాలన్నారు. 11వ వార్డు సచివాలయ పరిధిలో 40 లక్షల రూపాయలతో రోడ్లు, కాలువలు నిర్మించేందుకు శంఖుస్థాపనలు చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. 11వ వార్డులో వైసిపి నాయకులు ఎమ్మెల్యేకి భారీ స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. మహిళలు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, 11వ వార్డు ఇన్‌చార్జ్ ఆత్మకూరి రాజేష్, 10వ వార్డు మాజీ కౌన్సిలర్ కుందుర్తి సునీత, వైసిపి నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, ధన్యాసి రంగయ్య, కసుకుర్తి సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మ తల్లి నూతన విగ్రహాప్రతిష్ట

**సీతారామపురం నవంబర్ 16 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని పోకలవారిపల్లి గ్రామం నుండి నూతనంగా నేర్మించిన పోలేరమ్మ సహిత పోతురాజు నూతన విగ్రహాప్రతిష్ట మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు గంగానయమున గణపతి పూజలతో మొదలు పెట్టి పలు పూజాకార్యక్రమాలు నిర్వహించి సాయింత్రం దీక్షా హోమం, మూలమంత్ర అనుష్టానం, మంగళహారతులు ఇచ్చి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పూజలోపాల్గొన్నారు. ఈనెల 25 వ తేది వరకు ప్రతి రోజు వివిధ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని మండలంలోని ప్రతి ఒక్కరు అమ్మవారిని దర్శించుకోవాలని గ్రామ కమీటి సభ్యులు కోరారు.

## కావలి ఆర్టీసీ డిపోకు త్వరలో కొత్త బస్సులు



కావలి, నవంబరు 16 ప్రభాతవార్త కావలి ఆర్టీసీ డిపోకు త్వరలో కొత్త బస్సులు వస్తున్నామని కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావలి ఆర్టీసీ డిపోలో గురువారం డయల్ యువర్ డియం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు అడిగిన ప్రశ్నలకు డిపో మేనేజర్ సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రానున్న నూతన బస్సులను కావలి-పామూరు, కావలి-గానుగపెంట, కావలి-ఇస్కపల్లి తదితర ప్రాంతాలకు నడుపుతామన్నారు. ఎంతో మంది ప్రయాణికులు దీర్ఘకాలంగా కోరుతున్న ఈ రూట్లలో నూతన బస్సులను నడుపుతామన్నారు. 2011 సంవత్సరం నుండి కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ సంస్థకు 1500 కొత్త బస్సులు వస్తున్నాయన్నారు. వాటిని త్వరలో డిపోలకు కేటాయిస్తారన్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతి రోజు రద్దీని బట్టి శ్రీశైలంకు బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## రాష్ట్రాభివృద్ది చంద్రబాబునాయుడుతోనే సాధ్యం



**సైదాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ది టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని ఆర్‌వైజిపాలెం గ్రామంలో బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని మండల టీడీపీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ టీడీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి షూరిటీ బాండ్ల పత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఉన్న టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని, వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడా అభివృద్ధి జరిగిన పాపానలేదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆయనను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి, సంక్షేమాల గురించి ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిపార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు సుబ్రహ్మంరాజు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, పెమ్మసాని దిలిప్‌చౌదరి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రాజు, మండల టీడీపీ నాయకులు రమణయ్యనాయుడు, వరదబండి వెంకటేశ్వర్‌రెడ్డి, తోట శ్రీనివాసులురెడ్డి, కిరణ్‌కుమార్‌యాదవ్, కోటేశ్వరరావు, కేపీ రాజు, మస్తాన్‌నాయుడు, కృష్ణమనాయుడు, రమేష్‌బాబు, దశయనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన మేయర్ దంపతులు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబ ర్16, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థలో పారిశుధ్య కార్మికునిగాస్ధానిక 2వ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆనారోగ్యంతో మృతిచెందిన కందా మస్తానయ్య(52) కుటుంబాన్ని మేయర్ దంపతులు స్రవంతి, జయవర్ధన్‌లు గురువారం పరామర్శించారు. స్ధానిక అల్లీపురంలోని మృతుని నివాసంలో మృతదేహాన్ని మేయర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నగరపాలక సంస్థ నుండి మృతుని కుటుంబానికి రావాల్సిన పరిహారం మొత్తాన్ని త్వరతగతిన అందించాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

## ఎ.యం.సి చైర్మన్‌కు శుభాకాంక్షలు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్16, ప్రభాతవార్త** ఎ.యం.సి చైర్మన్‌గా నియమితులైన పేర్నాటి కోటేశ్వరరెడ్డికి నగరమేయర్ దంపతులు స్రవంతి, జయవర్ధన్‌లుగురువారం ఆయనను కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నగరమేయర్ దంపతులు మాట్లాడుతూ పేర్నాటి కోటేశ్వరరెడ్డి మాకు అత్యంత ఆప్తులని, కాంగ్రెస్ పఆర్టీ అనుబంధ సంస్ధ ఎన్.యస్.యు.ఐ జిల్లా అధ్యక్షులుగా పనిచేసినప్పటి నుండి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించి నుండి వారితో మా ప్రయాణం కొనసాగుతుందని పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పేర్నాటి చేసిన సేవలు గుర్తించి వారిని ఎ.యం.సి చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. వారు ఇంకా మరిన్న ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కలిసికట్టుగా పనిచేద్దాం-సార్వత్రిక ఎన్నికలలో విజయడంకా మోగిద్దాం




**వింజమూరు నవంబర్ 16 ప్రభాతవార్త** రాష్ట్రంలో జరుగుతున్న అధికారపార్టీ అరాచకపాలనను తెలుగుదేశం, జనసేన సంయుక్తంగా అరచాలకాలను ఎదుర్కొని 2024 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీని ఇంటికి సాగనంపాల్సిన బాధ్యత ఎంతైనా వుంది ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని ఎస్వి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన తెలుగుదేశం, జనసేన ఆత్మీయ సమావేశంలో బొల్లినేని మాట్లాడుతు ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని ఈ పాలన నుండి విముక్తి చెందేందుకు ప్రజలకు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఎ ఒక్క చెప్పుకోదగిని అభివృద్ధి జరగలేదని అన్నారు. కేవలం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్దే నేటికి సజీవ సాక్షంగా కనబడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పనితీరుని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం ప్రజల్ని భయబ్రాంతలుకు గురిచేస్తున్నారని విమర్శించారు. జనసేన అధ్యక్షులు పవన కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల భవిష్యత్తునుదృష్టిలో ఉంచుకొని కలిసి పనిచేసేందుకు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ప్రస్తుతం భవిషత్తకు గ్యారెంటీ కార్యక్రమాన్ని జనసేన, టిడిపినాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గుడ్‌మార్నింగ్ పిఎం కార్యక్రమానికి పిలుపునిచ్చారని ఆకార్యక్రమానికి కూడా తెలుగుదేశం నాయకులు హాజరు కావాలని బొల్లినేని సూచించారు. ఈకార్యక్రమంలో జనసేన సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు చెంచల బాబు యాదవ్, నియోజకవర్గ పరిశీలకు వికాస్ హరికృష్ణా, సీనియర్‌నాయకులు దంతులూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గొంగటి రఘునాదరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ గోద నరసారెడ్డి, నాయకులు అల్లూరు రవీంద్ర, రామారావు, వై.కృష్ణయ్య, తోట. మురళీ, కాశీరావు, లక్ష్మీనారాయణ, సత్యనారా యణ, చంద్ర మధుసూదన్, మహబూబాషా, గురుజాల వాసు, మాలా ద్రినాయుడు, రసూల్, బిజ్జం కృష్ణారెడ్డి , తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ది సాధ్యం



**కావలి, నవంబరు 16 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమవుతుందని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 16వ వార్డు వికలాంగుల కాలనీలో గురువారం మాలేపాటి నాయకత్వంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి ఆయన టిడిపి నేతలతో వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, వీధి లైట్లు కావాలని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, మండవ వెంకట్రావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, మంచాల ప్రసాద్, ఇగుటూరి మాల్యాద్రి, కమ్మిశెట్టి రమణయ్య, కొసూరి సురేష్, షేక్ బాబ్జి, అద్దంకి వెంకటేశ్వరరావు, నలబోతు శ్రీనివాసులు, కమతం శ్రీను, జంగాలపల్లి తిరుపతి, శేషయ్య, రమణయ్య, నాగేశ్వరరావు, చౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన ఏఎంసీ చైర్మన్ పేర్నాటి



**నెల్లూరు సిటీ, నవంబర్16, ప్రభాతవార్త** గురువారం జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డితో కలిసి నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు., ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. కోటేశ్వరరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరు ఏఎంసీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎంపీ పేర్నాటికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఓట్టూరు సుధాకర్, ఇతర కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా సాయినాధునికి పూజలు



**విడవలూరు, నవంబర్16, ప్రభాతవార్త** మండల కేంద్రంలో వెలసియున్న సాయినాధునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అలంకరణ చేశారు. పూల అలంకరణ, భక్తులుస్వామి వారి దర్శంచుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు మధ్యాహ్న బోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణానికి స్థల పరిశీలన



**కోవూరు, నవంబరు 16 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికా ర్జున స్వామి దేవస్థానంలో కార్తీకమాస పర్వదినం సందర్భంగా ఈ నెల 22వ తేదిజొన్నవాడ దేవస్థానం వేద పండి తుల ఆధ్వర్యంలో హోమాలు, అన్నదా నం స్వామివారి కళ్యాణ కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు చేపడుతున్నారు. వీటికి సంబంధించి స్థల పరిశీలన , హో మాలు ఏ ప్రాంతంలో ఏర్పాటు చేయా లి, అన్నదానం ఎక్కడ చేయాలి.. కళ్యా ణం ఎక్కడ నిర్వహించాలి అనే విషయాలపై గురువారం రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సభ్యులు రాధా కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు దేవస్థాన అర్చకులకు , పాలకమండలికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, నేతలు శివకుమా ర్‌రెడ్డి, సాయియశ్వంత్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.